
# నవభూమి వరంగల్



అనుబంధం

09 మార్చి ,2025 ఆదివారం పేజిలు:6

www.epaper.navabhoomi.in

## పాలకుర్తి ఎమ్మెల్యే,కాంగ్రెస్పార్టీ ఇన్చార్జిలపై

# అసత్య ఆరోపణలకు ఖండన

◆ బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు,రాపాక.సత్యనారాయణ




**పాలకుర్తి నవభూమి మార్చ్ 8** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మామీడాల.యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డిలపై గుర్తు తెలియని వ్యక్తులు టీపీసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్కు అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్య నారాయణ అన్నారు.ఈసందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఇప్పటికైనా కొంతమంది వారు కోవర్టు రాజకీయాలను మానుకోవాలన్నారు.,పాలకుర్తినియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే స్వంత ఖర్చులతో సేవలందిస్తున్నారాన్నారు. నాయకులపై అసత్యఆరోపణలు చేయడం బాధాకరమని ఇదిపూర్తిగారాజకీయకుట్రని, ప్రజలనుమభ్య పెట్టేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే, ఇంచార్జ్ లకు పార్టీ నాయకులమంతాఎంతోఅండగాఉంటామనపాలకుర్తి అభివృద్ధివర్ధంలోఐక్యంగావుందాం కెళతామన్నారు.తొర్రురు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మాట్లాడుతూ, ఝాన్సీ యశస్విని రెడ్డిలు ప్రజాసేవ కోసమే అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులపై తప్పుడుఆరోపణలు చేయడం అగౌరవ%శీ%గా సిగ్గుచేటుగా ఉందన్నారు.నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడానికి దుష్ప్రచారానికి పాల్పడటం రాజకీయం కాక మరేమిటి?అని ప్రశ్నించారు.దీని వెనుక ఉన్న కుట్రలను అర్థం చేసుకుని, నిజమైన నాయకత్వాన్ని ప్రజలు గౌరవించాలని కోరారు.పాలకుర్తి మండలఅధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ,పార్టీని బలోపేతం చేయ డానికి శ్రమిస్తున్న ఎమ్మెల్యే, ఇంచార్జ్ లను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేయడం అపనిందనీయమైన చర్య ఆని ఆన్నారు.పాలకుర్తి అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరూ ఈకుట్రను ఖండించాలన్నారు. నిరంతరంప్రజలమధ్యఉంటూనియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ బలో పేతంలో ఇంచార్జ్ శ్రమిస్తుంటే ఓర్వలేక అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని విమర్శించారు.కొడకండ్ల మండలఅధ్యక్షులు సురేష్నాయక్ మాట్లాడుతూ,ఇదిఒక పద్ధతి ప్రకారం కావాలనే జరుగుతున్న దుష్ప్రచారమన్నారు.నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవాలనే చూస్తున్న కొంత మంది, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. కానీ నిజంఎప్పటికీ నిగ్గుతేలుతుందంటూ నాయకులమంతా ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలకు ఎల్లవేళలా అండగా ఉంటా మని తెలిపారు.ఎమ్మెల్యే,ఇంచార్జు కలిసి కట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతుంటే ఓర్వలేని కొంతమంది దుష్ప్రచారం చేస్తూ ఆనందాన్ని పొందు తున్నారని విమర్శించారు.పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ,నాయకురాళ్లు స్వంత ఖర్చులతో అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే, వారిని నిందించడం తగదన్నారు. పాలకుర్తి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్న ఎమ్మెల్యేకి మద్దతుగా ప్రజలు నిలబడు తున్నారన్నారు.కోవర్టు రాజకీయాలు చేస్తూ ప్రజలనుతప్పుదోవపాటిస్తున్నారని,వ్యక్తిగత స్వార్దాలకు నాయకులను బదనామ్ చెయ్యకండన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే తనదైన శైలిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఆఅభివృద్ధిని పక్కదారిని పట్టి%శీ%చాలని కొంతమంది ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ నెహ్రు నాయక్ మాట్లాడుతూ, తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆన్నారు.రాజకీయంగాఎదగలేని కొంత మంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తున్నారన్నారు.కానీ పాలకుర్తి ప్రజలు నిజమైన నాయకత్వానికి అండగా నిలుస్తారన్నారు.ఈరోజు కూడా పెద్దవంగర మండలంలో స్వంత ఖర్చులతో కెనాల్ కాలువలు పూడికతీత పనులను చేపిస్తున్నారని, అలాంటి నాయకులకు అండగా అందరం ఉంటామని తెలిపారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి ద్వారాలను తెరిచి నడుస్తుంటే, ఇటువంటి కుట్రలు చేయడం న్యాయమా? పార్టీ బలోపేతానికి, ప్రజా అభివృద్ధికి నాయకురాళ్లతో కలిసి అందరం కలసి కట్టుగా నిలబడతామన్నారు.తొర్రురు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగళి ఉషా మాట్లాడుతూ,పాలకుర్తి నియోజకవర్గ మహిళల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్న ఎమ్మెల్యే, ఇంచార్జ్ లపై ఆరోపణలు చేయడం అన్యాయమని.మహిళా నాయకత్వాన్ని అణచివేయాలనే కుట్రలను ఖండించాలన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక తోబుట్టువుల మమ్మల్నికాపాడుకుంటున్ననాయకురాళ్లను విమర్శిస్తే ఉరుకోబోమని హెచ్చరిస్తున్నా మన్నారు.నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ, యువతగా పాలకుర్తి అభివృద్ధికి మద్దతుగా ఉంటామని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫిర్యాదు చేస్తే, దానిని విచారించకుండా ప్రచారం చేయడం తగదన్నారు.నిజమైన నాయకత్వానికి భద్రంగా అండగా ఉంటా మన్నారు యువత ఈరోజున పాలకుర్తి నియోజకవర్గంలో దైర్యంగా తిరుగుతున్నాం అంటే అది ఎమ్మెల్యే మాకిస్తున్న ధైర్యమని గతంలో యువతను ఏవిదంగా వాడుకొని వదిలేసారోగుర్తుచేసుకోవాలనిసూచించారు. పాలకుర్తి ప్రజలకు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇప్పటికైనా ప్రజలు అసత్య ఆరోపణలను నమ్మవద్దని అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నాయకత్వానికి మద్దతుగా నిలుద్దామని, పాలకుర్తి అభివృద్ధి కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగుదామని కోరుతున్నారు.

## కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా

# దినోత్సవ వేడుకలు

◆ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి మార్చ్ 8** పాలకుర్తి నియోజకవర్గంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌరవ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్అనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగాప్రత్యేకకార్యక్రమాన్నినిర్వహించడం జరిగిందనీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్, వివిధ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపు కోవడంతో పాటు మహిళాశక్తికి గౌరవ సూచకంగాపలువురుమహిళానాయకులను సన్మానించి,శు భాకాంక్షలుతెలిపారు..ఈకార్య క్రమంలో పాలకుర్తి నియోజకవర్గ బ్లాక్,వివిధమండలాలమహిళాఅధ్యక్షులను మహిళనాయకులను ప్రత్యేకంగా సన్మానించడంజరిగిందన్నారు..ఈ సందర్భంగా మహిళల సమాజ హితం కోసం వారి కృషిని ప్రశంసిస్తూ, నాయకత్వపాత్రలో ఉన్న ప్రతిమహిళనుప్రోత్సహించారన్నారు.మహిళాదినోత్సవం అంటే కేవలం ఒకరోజు కాదని,ప్రతిరోజూమహిళలను గౌరవించాలని మహిళాసాధికారతద్వారాసమాజఅభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.తొర్రురు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మాట్లాడుతూ, సన్మానిస్తున్న మహిళ నాయకులు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిగా నిలుస్తారని.పాలకుర్తి నియోజకవర్గంలో మహిళలహక్కులను,అభివృద్ధినిముందుకు తీసుకెళ్లేందుకు నాయకత్వం అంకిత భావంతో పని చేస్తుందని తెలిపారు.వివిధ మండలమహిళాఅధ్యక్షులు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, రాజకీయాల్లో,సామాజిక రంగాల్లో మహిళల పాల్గొనటాన్ని ప్రోత్సహించి మహిళాశక్తిని వెలుగులోకిరావాలని, ప్రతి మహిళలు ముందుకు రావాలన్నారు.పార్టీ సీనియర్ నాయకులుమాట్లాడుతూ,పార్టీలో మహిళల ప్రాధాన్యత పెరుగుతోందని మహిళల రక్షణ, అభివృద్ధికి పాలకుర్తి నియోజకవర్గ నాయకత్వంఎప్పుడూఅండగా ఉంటుందని.ఆన్నారు. మహిళలు సమాజానికి మార్గదర్శకులని, మహిళా సాధికారతే అభివృద్ధికి మూలమని,సమాజ నిర్మాణంలో మహిళల పాత్రను గౌరవిద్దామన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ



**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం రోజున బాతాల రాజన్న భవన్ లోని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి అధ్యక్షత వహించగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి మహిళా నాయకురాలు కుడుమేత సరస్వతి,బొమ్మెర రాజేశ్వరి, మాట్లాడుతూ విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమని అన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు,అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. మహిళలపై జరుగు తున్న దోపిడీ,ఫీడనాలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు,పని పరిస్థితుల మెరుగుకై,ఓటుహక్కుకై సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని మహిళలు క్రీడలు,వ్యవసాయం,వైద్యం,విద్య, రాజకీయం ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పెడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. మహిళలందరూ ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు బూడిద లావణ్య, లెంకలపల్లి లక్ష్మి,గన్నారపు మల్లిక,బల్ల సునీత, చింతల రజిత,ఎద్దు పుష్ప,జంబూజి పద్మ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు పీక కిరణ్, దారకొండ శంకర్,అయితే బాపు,బడతల వెంకటస్వామి,మంథని మల్లేష్,పోలోజి సత్యనారాయణ,అక్కల బాపు యాదవ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

**పాలకుర్తి నవభూమి మార్చ్8** మహిళా దినోత్సవం సందర్భంగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవిందర్ స్థానిక జెడ్పీస్కూల్ హెచ్ఎం శోభారాణి,కానిస్టేబుల్ అశ్విని,ఎస్సై లింగారెడ్డి సతీమణి నిర్మలా దేవిలను శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి గంట.రవీందర్ పాల్గొనిమాట్లాడారు. సమాజంలో మహిళల ప్రాతినిధ్యాన్ని వివరించారు. సమాజంలో మహిళలలు గౌరవించబడినప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పారు. మూడ నమ్మకాలు నిర్మూలనకు మహిళల పాత్ర కీలకమన్నారు. సావిత్రి భాయి పూలే ఆదర్శంగా ముందుకెళ్లాలని వివరించారు.




### కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన

# వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- నష్కల్ నుండి హసన్ పర్తి, చింతలపల్లి నూతన రైల్వే బైపాస్ లైన్లు
- ఓఆర్ ఆర్ చుట్టూ అలైన్‌మెంట్ చేయాలని కోరిన వరంగల్ఎంపీ
- విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ మంత్రి
- వరంగల్ ఎంపీ, డాక్టర్ కడియం.కావ్య

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 8** తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,కొండా.సురేఖ, ధనసరి అనసూయ సీతక్కలతో కలిసి వరంగల్ ఎంపి డా.కడియం కావ్య శనివారం మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ,దక్షిణ భారతదేశానికి ముఖ్య కూడలిగా ఉన్న కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ని కలసి కోరడం జరిగిందనీ తెలిపారు. తెలంగాణ పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నకేంద్రమంత్రినిమర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.. ఈసందర్భంగా కాజీపేట జంక్షన్ను రైల్వే డివిజన్గా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశామన్నారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓఆర్ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రినీ కోరినట్లు వరంగల్ ఎంపి తెలిపారు. ఇట్టి విషయంపై వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బైపాస్ను ఓఆర్ఆర్ చుట్టూ అలైన్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. వరంగల్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు వరంగల్ జిల్లాప్రజాప్రతినిధుల టీం వర్క్తోనే సాధ్యమవుతుందని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ అప్ గ్రేడ్ పై త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని మరోసారి కలుస్తామని ఎంపీ తెలియజేసారు. అనంతరం ప్రపంచమహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డిమహిళామంత్రులుకొండా.సురేఖ,ధనస రి.సీతక్క,వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యలను శాలువాలలతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు.





### కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# మహిళా దినోత్సవ వేడుకలు

- సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర అపారము
- అత్యాచారాలు, భ్రూణహత్యలు ఇంకా కొనసాగుతుండటం బాధాకరం
- మాటల్లో కాకుండా చేతల్లో ప్రభుత్వాలు పని చేస్తేనే మార్పు సాధ్యం
- వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి శ్రీమతి వడ్డేపల్లి సునీత దేవి

**మహబూబాబాద్‌టౌన్ మార్చ్8, నవభూమి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి శ్రీమతి వడ్డేపల్లి సునీత దేవి అధ్యక్షత వహించగా, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ఎనిమిది మంది మహిళలు (శ్రీమతి కె. గిరిజ (స్కూల్ అసిస్టెంట్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్), శ్రీమతి ఆంగోతు పద్మ (అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్), ఆర్. రమాదేవి, తప్పెట్ల కళ్యాణి, ఎస్. రమాదేవి (ఆర్టీసీ ఉద్యోగి), దండెం మణి ప్రసన్న (జూనియర్ అసిస్టెంట్, ఏసీటీవో కార్యాలయం), మునిసిపల్ స్లీపర్ శ్రీమతి పుచ్చకాయల లక్ష్మి, విమలను సన్మానించారు ఈ సందర్భంగా మహిళా ప్రతినిధి సునీత గారు మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలైతేనే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే, అత్యాచారాలు, భ్రూణహత్యలు ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని, మాటల్లో కాకుండా చేతల్లో ప్రభుత్వాలు పని చేస్తేనే మార్పు సాధ్యమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, అధ్యక్షులు ఎన్. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పులి దామోదర్, మేడ వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, పెద్ది వెంకన్న, బిక్షం, పగడయ్య, మద్దెర్ల రాజన్న, నరసింహారావు, దేవేందర్ రెడ్డి, దేవ్ సింగ్, మోహన్, ప్రభాకర్, సాగర్, గోనే శ్యామ్ రావు, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహణ

### విజేతలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేత





**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:**ఆదర్శ విద్యా సంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదర్శ నగర్ కాలనీ లో శనివారం రోజున షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ లో పది జట్లు పాల్గొనగా మొదటి బహుమతి ఉదయ్ - ప్రవీణ్ 1116/- రూపాయలు,రెండో బహుమతి నవీన్ - విజయ్ 516/- రూపాయలు,ఉత్తమ క్రీడాకారునిగా హాట్కార్ రమేష్ లు విజేతలుగా నిలిచారు.విజేతలకు ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు నగదు తో పాటుగా, మెమంటోలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ కరుణాకర్ రావు ను ఆదర్శనగర్ షటిల్ టీం సభ్యులు ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా కరుణాకర్ రావు మాట్లాడుతూ ముందుగా ఆదర్శ నగర్ షటిల్ సభ్యులను అభినందించారు.పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవముల సందర్భంగా ఆల్కహాల్ లాంటి పార్టీలకు దూరంగా వుంటూ ఇలా షటిల్ టోర్నమెంట్లు నిర్వహించుకోవడం అభినందనీయం అని కొనియాడారు.క్రీడాలతో మానసిక ఉల్లాసం ప్రశాంతత ఉంటుంది అని అన్నారు.ఈ కార్య క్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,ఆత్మకూరి కుమార్ యాదవ్,గడ్డం కొమురయ్య,హాట్కార్ రమేష్,కుమ్మరి అశోక్,ఉదరి లక్ష్మణ్,శ్రీనివాస్,రమేష్,రాంనారాయణ,విజయ్, ప్రవీణ్,నవీన్,నందు,ఉదయ్, మహేష్,రూపేష్, రామ్,దుర్గ రావు,వరుణ్,రితీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం సోమవారం నాడు పునః ప్రారంభం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 8** ఈనెల 10న సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం కానుందనిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. వరంగల్ - ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా అప్పుడు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమేనన్నారు ఈసందర్భంగా ఈమోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ముగిసి నందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వినతుల స్వీకరణ కార్యక్రమం ఈనెల10(సోమవారం)నుంచి కలెక్టరేట్ సమీకృత ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.కావున జిల్లా ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించాలని అర్జీలతో ఈప్రజావాణిని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# చట్టాలకే పరిమితమైన స్త్రీ హక్కులు

### : జూపాక సుభద్ర, రచయిత్రి,విశ్రాంత అదనపు కార్యదర్శి

◆ సదస్సుకు 100 మందికి పైగా ఉపాధ్యాయులు హాజరై మహిళా సాధికారతపై చర్చించారు

**మహబూబాబాద్‌టౌన్, మార్చి8,నవభూమి:** అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) ఆధ్వర్యంలో మహిళా సదస్సు టీపిటిఎఫ్ భవన్‌లో నిర్వహించారు.ఈ సదస్సుకు టీపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ. సువర్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా హాజరైన జూపాక సుభద్ర (రచయిత్రి, విశ్రాంత అదనపు కార్యదర్శి) దశాబ్దాల పోరాటాలు %-% మహిళా అభ్యుదయ పరిణామాలు అనే అంశంపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కులు కేవలం చట్టాలకే పరిమితమైపోయాయి, కానీ అవి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. మహిళా సదస్సు అనేది ప్రత్యేకంగా శ్రామిక మహిళలకు సంబంధించినదని, ఇప్పటికీ 20% మహిళలు మాత్రమే వ్యవస్థీకృత రంగంలో పని చేస్తుండగా, 80% మంది మహిళలు అవ్యవస్థీకృత రంగంలో శ్రమిస్తున్నారు అని తెలిపారు.అంతర్జాతీయ శ్రామిక పోరాట దినం వెనుక 140 మంది మహిళల రక్తం కలిసి ఉంది. కనీస వేతన హక్కుల కోసం పోరాడిన వారి త్యాగాల ఫలితమే ఈ ప్రత్యేక దినం అని ఆమె గుర్తుచేశారు. బహుజన కులాల్లో సతీసహగమనం కనిపించకపోయినా, జోగిని వ్యవస్థ అట్టడుగు వర్గాలకు చెందినదిగా, దేవదాసి వ్యవస్థ ఉన్నత వర్గ స్త్రీలకు సంబంధించినదిగా అభివర్ణించారు.సమాజంలో మహిళల రక్షణ కోసం బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు, వితంతు వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇల్లు శుభ్రం చేయడానికి చీపిరి అవసరమైనట్లే, సమాజంలో మార్పు కోసం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అంతేకాకుండా, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ మహిళా వేతన వివక్ష కొనసాగుతుందని, నల్లజాతీయులకూ తెల్లజాతీయులకూ వేతనాల్లో వ్యత్యాసం కనిపిస్తూనే ఉందని అన్నారు. స్వతంత్ర భారతదేశం 76 సంవత్సరాలు పూర్తయినా, తెలంగాణ రాష్ట్రంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలో పురుషులు మాత్రమే ఉన్నారు, మహిళలకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి అని ఆమె విమర్శించారు.న్యాయవ్యవస్థలోనూ లింగ అసమానత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం 754 మంది పురుష న్యాయమూర్తులు ఉన్నప్పటికీ, మహిళా న్యాయమూర్తుల సంఖ్య కేవలం 107 మాత్రమే అని తెలిపారు. మహిళా సాధికారత కోసం పురుషుల సహకారం తప్పనిసరని ఆమె అన్నారు.ఈ మహిళా సదస్సులో టీపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, వై. సాయిబాబా, రాచకొండ ఉపేందర్, కొండం జనార్దన్, తాళ్లూరి రవీందర్, సంఘ శ్రీనివాస్, పి. రవీందర్ రెడ్డి, కె. గిరిజ, సబియా భాను, డి. పద్మ, జి. నిర్మల, ఊకే పద్మ, గుజ్జు కృష్ణవేణి, శ్రీకళ, సీనియర్ నాయకులు సోమా విష్ణువర్ధన్, యాదగిరి, సారెడ్డి రామలింగారెడ్డి, గుండ్ల విజయ్ కుమార్, సజ్జనము విద్యాసాగర్, వై. యాకయ్య, ఏ. బాబురావు, తీగల రమేష్, బి. సురేష్, నరసింహ రాజు, సురేందర్, కదిరే ప్రభాకర్, ఈక ఆదినారాయణ, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







### మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో సమీక్ష

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 8** మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ గౌరవ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాలమేరకు మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల.రవిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డిలు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం దిశగా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లే సందర్భంగా ఈనెల16నరాష్ట్రముఖ్యమంత్రి గౌరవ రేవంత్రెడ్డి చేతుల మీదుగా సుమారు 800 కోట్ల రూపాయలకు అభివృద్ధి పలాల ప్రజలకు అందేవిధంగా శంకుస్థాపన కార్య క్రమాలనూ ఏర్పాటు చేయడమైనదన్నారు.. ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం నిడిగొండ,తూర్పుగూడెం,పడమటి గూడెం,పత్తి షాపూర్,రామచంద్రపురం, లక్ష్మీ తండా,ఇబ్రహీంపురం గ్రామాల్లో కాంగ్రెస్పార్టీ సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేసి యువజన కాంగ్రెస్ కమిటీలు, మహిళా కాంగ్రెస్ కమిటీలు, ఐదు మందితో సోషల్ మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని దిశా నిర్దేశం చేస్తున్నామన్నారు .ఈసంవత్సర కాలంలో ప్రభుత్వం చేసినటువంటిఅభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వివరిస్తూ మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ, మార్చి 31 లోపు అర్హులందరికీ రైతు భరోసా కార్యక్రమం , ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, ఈ నెలాఖరులోగా రేషన్ అర్హులందరికీ రేషన్ కార్డులు, త్వరలో ఇందిరమ్మఇండ్లు ఇందిరమ్మ భరోసా, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలనూ తెలియజేస్తూన్నామన్నారు ఈమండలం నుండి సుమారు15000 వేలమందిని హాజరయ్యే విధంగా సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేయడమైనదన్నారు.ఈకార్య క్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు లింగాజి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాస్ క్రాంతి కుమార్,జిల్లాకార్యదర్శి మంద.రమేష్ మండలప్రధాన కార్యదర్శి కావాటి భాస్కర్ యాదవ్,నామాల బుచ్చయ్య,లింగాల.జోగా రెడ్డి,గొట్టం భాస్కర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి,లోన.శ్రావణ్ కుమార్,తాటికొండ వెంకటేష్ యాదవ్,అశోక్, నీలం యువరాజ్, మండలయూత్అధ్యక్షుడు రంగు రామకృష్ణ ఆయాగ్రామాలఅధ్యక్షులుమాజీసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మహిళలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ భరోసా



**మంగపేట, మార్చి 08(నవభూమి):**మంగపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండారం శివకుమార్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. శివకుమార్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు నిత్యవసరకులను శనివారం సహకారంగా అందించారు. ఈ కార్యక్రమం ట్రస్ట్ మండల అధ్యక్షులు నూత్తుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గైడెన్సీ జై భీమ్ రామ్మోహన్, రాష్ట్ర సభ్యులు సాంబయ్య, గౌరీ శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోని మానవుని సృష్టికి మూలంస్త్రీ

### -మహిళలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, అన్ని శాఖలలో గ్రామ మండల జిల్లా స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరితో పాటు జిల్లాలోని మహిళందరికి.. అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సృష్టికి మూలం స్త్రీ అని, పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్నిరంగాల్లోముందడుగువేస్తున్నారన్నారు విజయాలు సాధిస్తు అనేక ఉన్నతమైన శిఖరాలకుచేరుతున్నారనిదీంతోవారందరూ స్ఫూర్తిదాయకమన్నారు. ఈనెల10వ తేదిన సోమవారం నాడు కలెక్టరెట్లోని కాన్ఫెరెన్స్ హల్లో మధ్యాహ్నం2గంటలకు. జిల్లామహిళ, శిశుసంక్షేమశాఖఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు.

## అంతా చూస్తుండగానే అదుపుతప్పిన కారు.. క్షణాల్లోనే..

**వరంగల్ (నవభూమి)::** సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కాకతీయ కెనాల్?లో గల్లంతు కాగా.. ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో మహిళను స్థానికులు అతికష్టం మీద రక్షించి ప్రాణాలు కాపాడారు. కుటుంబసభ్యులు ప్రమాదానికి గురికావడంతో బాధితురాలు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ ఎల్ఐసీలో డెవలప్మెంట్ ఏజెంట్?గా పని చేస్తున్నారు. బంధువుల ఇంటికి వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి ఇవాళ (శనివారం) ఉదయం తన కారులో బయలుదేరాడు. అనితోపాటు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే అప్పటివరకూ సాఫీగా సాగిన వారి ప్రయాణం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురి చేసింది. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. స్థానికులు చూస్తుండగానే ఎస్సారెస్పీ కెనాల్?లోకి కారు దూసుకెళ్లింది. దీంతో గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేశారు.

# మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

- ◆ మహిళల సంకల్పశక్తి అపూర్వం
- ◆ మహిళా పోలీసుల సేవలు ప్రశంసనీయం
- ◆ మహిళా సాధికారత భవిష్యత్ తరాలకు మార్గదర్శకం
- ◆ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్





**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 8, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళా పోలీస్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో విశేషంగా రాణించిన మహిళా పోలీసు సిబ్బందిని గౌరవిస్తూ, వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల్లో సంకల్ప శక్తి అపూర్వమని, వారు ఏదైనా సాధించగలిగే శక్తి కలిగి ఉన్నారని అన్నారు. దేశంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించడమే కాకుండా, కొన్ని రంగాల్లో మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మహిళా అధికారులు, సిబ్బంది రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ, రైటర్ బాధ్యతలు, గృహ హింస, వైవాహిక వివాదాల కౌన్సెలింగ్ వంటి సేవలను సమర్థవంతంగా అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. పురుషులతో పోలిస్తే మహిళలకు మరింత నిబద్ధత ఉందని, వారు పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత నేటి సమాజానికి అవసరమని, మహిళలు సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎస్పీ తెలిపారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా సాధికారత కోసం పోలీస్ శాఖ మరింత మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

◆ కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి





**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో రైతు వేదిక వద్ద శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొదటగా కాటారం గ్రామ పంచాయతీ నందు మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టే లేదు,స్త్రీ లేకపోతే గమనమే లేదు,స్త్రీ లేనిదే సమాజమే లేదు,స్త్రీలు అంటేనే మల్టీ టాలెంటెడ్ పర్సన్స్ అని,మహిళ అంటే అందులోనే అర్థం ఉందని,యం అంటే మల్టీ టాలెంటెడ్ పర్సన్స్ అని,ఏ అంటే యాంబిషన్ అని,ఎచ్ అంటే హ్యూమరస్ అని (చిరునవ్వుతో ఉంటారని) ఐ అంటే ఇన్స్పియర్బుల్ (స్ఫూర్తిదాయకం అని)ఎల్ అంటే లవబుల్ (సమాజాన్ని ప్రేమిస్తారని) ఏ అంటే ఆర్సం (అద్భుతాలు చేయగల వ్యక్తులు) ఈ మొత్తానికి అర్థం బహుముఖ ప్రజ్ఞాశీలురైన స్త్రీలు ఒక ఆశయంతో జీవిస్తూ ఎందరికో స్ఫూర్తి దాయకమై చిరునవ్వుతో ఎలాంటి పని నైనా చేయగలరని అలాంటి స్త్రీలను మనం గౌరవించు కోవటం మన సాంప్రదాయమని అన్నారు. ఈ గ్రామసభకు మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శఖీర్ ఖాన్,ఫీల్డ్ అసిస్టెంట్,ఆశాలు, అంగన్వాడి టీచర్స్, ఐకెపి సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆశాల నుండి ఒకరిని, అంగన్వాడీ టీచర్స్ నుండి ఒకరిని,ఫీల్డ్ అసిస్టెంట్ ను,గ్రామ పంచాయతీ సిబ్బంది నుండి ఒకరిని, గ్రామస్తుల నుండి ఒకరిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,సన్మాన గ్రహీతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర




**మంగపేట, మార్చి 08(నవభూమి ):**తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి కోసం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట పాఠశాలను నియమించారు.ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నుండి 240 మంది విద్యార్థిని, విద్యార్థులను, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బయ్యారంలో ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిపిటిస్) ని సందర్శించి విద్యార్థుల్లో ఎంతో టెక్నిక్, నూతన టెక్నాలజీ, పవర్ ప్రొడక్షన్, రాష్ట్ర సాంకేతిక రంగాల్లో పూర్తిగా తెలుసుకొని ఆనందింపచేశారు. అదేవిధంగా కిన్నెరసాని సందర్శించి జింకలను తర్వాత బోటింగ్ విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచలంలోని భద్రాద్రి రామయ్య దేవస్థానం దర్శనం చేసుకొని,పర్ణశాలకు వెళ్లి తిరిగి గమ్యస్థానమైన పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట కు చేరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రాబోవు కాలంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాస్త్రం పరంగా చాలా కొత్త కొత్త విషయాలను నేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ఎర్రం సుమతి,ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు దాట్ల పద్మ, అల్లం శ్రీనివాస్, చీపు రామారావు, గుండారపు శ్రీనివాస్, భూక్యమహాదేవి, కొత్తపెల్లి పోషన్న, గడ్డం శ్రీనివాస్, కారం గణేష్, శనిగరపు జమున, పాయం వీరనారాయణ, వజ్జా సుజాత,రాస మల్ల సురేందర్, కర్రీ సంపూర్ణమ్మ, సత్యవతి సుశీల తులసి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సీసీ రోడ్ల మరమ్మతులకు ఐదు కోట్లు మంజూరు

### సిఆర్ఆర్ నిధులతో మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలియ జేసిన ఆయా గ్రామాల ప్రజలు



**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాలకు సీసీ రోడ్లు నిర్మాణాల కొరకు మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకుని సుమారుగా ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. వివరాల్లోకి వెళ్ళితే సిఆర్ఆర్ నిధులతో మండలం లోని ఆదివారంపేటకు 5 లక్షలు,ఆంకుశాపూర్ కు 5 లక్షలు,బయ్యారం కు 5 లక్షలు,బోప్పారం కు 5 లక్షలు,దంతలపల్లి కు 5 లక్షలు,చింతకానికి 10 లక్షలు,ధామెరకుంట కు 10 లక్షలు,దన్వాడ కు 10 లక్షలు,ధర్మసాగర్ కు 5 లక్షలు,గంగారం కు 10 లక్షలు,గుమ్మళ్లపల్లి కి 5 లక్షలు,గుండ్రాత్ పల్లికి 5 లక్షలు,ఇబ్రాహీంపల్లెకు 5 లక్షలు, జాదురావుపేట కు 5 లక్షలు, గారెపలికి 10 లక్షలు,కాటారం కు 15 లక్షలు,కొత్తపల్లి కి 10 లక్షలు,మధ్ధులపల్లి కి 10 లక్షలు,బస్వా పూర్ కు 5 లక్షలు,నస్తూర్ పల్లికి 5 లక్షలు,ఓడిపిలవంచ కు 10 లక్షలు,ప్రతాపగిరికి 5 లక్షలు,భూడుదిపల్లెకు 5 లక్షలు,దేవరాంపల్లెకు 5 లక్షలు,శంకరాంపల్లెకు 10 లక్షలు,వీరాపూర్ కు 5 లక్షలు,విలసాగర్ కు 5 %ఎ% లక్షలు మంజూరు,అలాగే పిడబ్ల్యూ రోడ్ నుండి జగ్గయ్యపల్లె వరకు 57 లక్షలు, జడ్పీ రోడ్ నుండి బోడపల్లి వరకు 37 లక్షలు, జడ్పీ రోడ్ నుండి వీరా పూర్ వరకు 65 లక్షలు, పి డబ్ల్యూ రోడ్ నుండి దంతలపల్లె వరకు ఒక కోటి మూడు లక్షల రూపాయలు మంజూరు అయినట్లు మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయం వారు తెలియజేసారు.మండల లోని గ్రామాల ప్రజలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## మండలంలోని పలుగ్రామాలలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

◆ అధికారికంగా నిర్వహించిన అధికారులు







**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున కాటారం మండలం లోని పలు గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండలం లోని దన్వాడ, దేవరాంపల్లి,గంగారం,విలాసాగర్, దామేరకుంట,గుమ్మళ్లపల్లి,జాదురావు పేట, ఓడిపిలవంచ, మద్ధులపల్లి,కొత్తపల్లి,అంకుశాపూర్,మేడిపల్లి,చిదినపల్లె,ప్రతాపగిరి,కాటారం,రెగులగూడెం,చింతకాని గ్రామ పంచాయతీ లలో మహిళా గ్రామ సభలు నిర్వహించి,పలు రంగాలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను గుర్తించి శాలువాలతో సన్మానం చేశారు.ఈ సంధర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక,రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఉన్నత భవిష్యత్ కోసం నిరంతరంగా శాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని సూచించారు. అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణించ గలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు.ఇంటిని చక్క దిద్దటం లోనే కాకుండా అంతరిక్షం లోనూ విహరిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మండల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది, వివిధ రకాల ఉద్యోగులు,సన్మాన గ్రహీతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటేలో

# సత్తా చాటిన గూడ శ్రీ చైతన్య

◆ ప్రతిభ కనపరచి మొదటి విభాగంలో ప్రథమ బహుమతి కైవసం

◆ శ్రీ చైతన్యకు ఉపాధ్యాయులు, గ్రామస్తుల అభినందన



**పాలకుర్తి నవభూమి మార్చి 08** జిల్లాలోని పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన గూడ జయలక్ష్మీ - రవీందర్ గౌడ్ దంపతుల కూతురు శ్రీ చైతన్య మహబూబాబాద్ జిల్లాలోని గుమ్మడూర్ ఎం. జె. పి బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతుంది,ఇటీవలే ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి బంగారు పతకం మొదటి విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది.తండ్రి రవీందర్, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న శ్రీ చైతన్యను లక్ష్మీ నారాయణ పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలుకర రేణు, కారోబర్ గుండెవెని కుమార స్వామి,మాజీ వైస్ ఎంపిపి గూడ దామోదర్ గౌడ్, మాజీ సర్పంచులు పోగు రుషేద్రం, మజ్జిగ కవిత శ్రీశైలం, బండిపెల్లి మణెమ్మ, గిలకత్తుల సుధాకర్, మల్యాల సరిత పర్ష రాములు ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్ గౌడ్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండెవెని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మజ్జిగ కొంరయ్య, వార్డు సభ్యులు పోగు నాగమ్మ - ఆంజనేయులు, పడిషే అశోక్, గూడ యాదగిరి, పోగు డాక్టర్ చిరంజీవి, పల్లె పర్ష రాములు, చిలువేరు మహేందర్ నాయకులు గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు.

# బీఎచ్పీఎస్-రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుని నియామకం

◆ బంజారా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ నాయక్



**పాలకుర్తి నవభూమి మార్చి 08** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో బంజారా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు మహేందర్ నాయక్,బీఎచ్పీఎస్-ఎల్ఏటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భూక్యా వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో.. బీఎచ్పీఎస్-ఎల్ఏటీ జనగామ జిల్లా అధ్యక్షులుగా భూక్యా కిషన్ నాయక్ ని శనివారం నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ నాయక్ మాట్లాడుతూ..సంఘము నియమ నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని, సంఘము అభివృద్ధికి అనునిత్యం కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎచ్పీఎస్-ఎల్ఏటీ సంఘము సభ్యులు జాటోత్ రాహుల్ నాయక్, గుగులోత్ నర్సింహా నాయక్, లకావత్ నాగరాజు నాయక్, జాటోత్ రాము నాయక్, కునుసోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రానించాలి

### యువజన నాయకుల ఆధ్వర్యంలో పలువురికి సన్మానాలు





**కాటారం,మార్చి 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉత్తమ సేవలు అందించిన పలు ఉద్యోగులను గుర్తించి సత్కారం చేసారు.వివరాల్లోకి వెళ్ళితే కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ చల్ల సునిత ను,అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం డాక్టర్.మంత్రి మౌనిక ను శాలువాతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్య క్రమంలో యువజన నాయకులు చీమల రాజు, కొట్టే ప్రభాకర్,పసుల మొగిలి,పెండ్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్‌పై

# సస్పెండ్‌ను ఎత్తి వేయాలి

- దళిత ఉపాధ్యాయురాలును కులం పేరుతో అవమానించి, వేధింపులకు గురిచేసిన
- ముగ్గురు ఉపాధ్యాయులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలి
- అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు

**మహాముత్తారం మార్చి8 నవభూమి:** పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న లింగమల్ల శంకర్ టీచర్ పై సస్పెండ్ ఎత్తివేసి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. మహాముత్తారం లో పత్రికా విలేకరుల సమావేశంలో రామగిరి రాజు మాట్లాడుతూ...నిట్టూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న లింగమల్ల శంకర్, తన భార్య జ్యోతి అదే గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎస్ రోషన్ కుమార్, ఆర్ ,వినోద్, కే సమ్మయ్య ల ద్వారా వేధింపులకు అవమానాలకు అవహేళనకు, గురవుతున్న తరుణంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో ముగ్గురు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, అంతేకాకుండా వారిపై దళిత మహిళ ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేస్తున్నందుకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందన్నారు. అది మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు జ్యోతి భర్త లింగమల్ల శంకర్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా కుట్రపూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు రోషన్ కుమార్, వినోద్, సమ్మయ్యలు, దళిత వర్గానికి చెందిన లింగమల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలలో గుడ్ మార్నింగ్ బదులు జై భీమ్ అనిపిస్తున్నాడని సంబంధంలేని విషయాన్ని రాద్ధాంతం చేశారని ఆరోపించారు, లింగమల్ల శంకర్ తన సతీమణి, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలను ఉచితంగా అందజేయడం తప్పా అని అన్నారు. వారు ఎలాంటి తప్పు నేరం చేయలేదన్నారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తమపై నమోదు అయిందని తెలుసుకున్న ముగ్గురు ఉపాధ్యాయులు అరెస్టు అయితామన్న భయంతో కౌంటర్ కేసు నమోదు చేయించాలని కుట్రపూర్త ఆలోచనతో లింగమల్ల శంకర్ కుల మతపరమైన ప్రస్తావన తీసుకొస్తున్నాడని తప్పుడు సమాచారాన్ని జిల్లా కలెక్టర్కు డీఈఓ కు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల చేత ఇప్పించారన్నారు, దశాబ్ద కాలానికి పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న భార్యాభర్తల పై ఏనాడు చిన్న ఆరోపణలు కూడా రాలేదని, నిట్టూరులో మాత్రం ఉపాధ్యాయులు తాము చేసిన



తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి కలెక్టర్ డీఈవోకు ఫిర్యాదు చేయిస్తున్నారని ఆరోపించారు, లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను ఎత్తి వేయించి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ,మహిళా టీచర్లు ఉద్యోగులు, అవసరాల కోసం శరీరాన్ని శీలాన్ని అమ్ముకుంటారని, అవమానపరిచి టీచర్ ను కులం పేరుతో దూషించిన ముగ్గురు ఉపాధ్యాయులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తక్షణమే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులపై నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి, తీసుకువెళ్తామన్నారు, ఆ ముగ్గురు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని లింగమల్ల శంకర్ ని విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని రామగిరి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

# 16న ఘనపూర్ (స్టేషన్)లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 8** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మాజీఉపముఖ్యమంత్రి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి శనివారం పరిశీలించారు.ఈనెల16న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్న సందర్భంగా చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,డీసీపీ రాజమహేంద్రనాయక్లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆయా ప్రాంతాలను సందర్శించి తాహాశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్లో వంద పడకల ఆసుపత్రి, నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరగా స్థలాన్ని చదునుచేయించాలన్నారు.సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు చేపట్టవలసి ఉన్నందున అందుకు అనువైన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించాలన్నారు.తదనంతరం పాలకుర్తి రోడ్డులోని శివునిపల్లిలోస్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లుభవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ,ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతూ,800 కోట్ల రూపాయలతో ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలో పలు అభివృద్ధిపనులకు నిధులు మంజూరు ఆయ్యాయని, అధికారులు సమన్వయంతో పనులను వేగవంతంచేయాలన్నారు.యంగ్ ఇండియాసమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం,విద్యుత్ సబ్ స్టేషన్లు, ఏడు మండలాల వారీగా ఎంపికచేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మఇళు ్లు,పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థలపరిశీలన చేసి పెట్టుకోవాలన్నారు.అదేవిధంగా ఆర్ఎస్ ఘన్పూర్ స్టేషన్ రిజర్వాయర్ నుండినవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకుఏర్పాట్లుచేపట్టాలన్నారు.ప్రణాళికాబద్ధంగా తగిన అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను చేపడుతూ మ్యాప్ లను రూపొందించాలన్నారు.అధికారులు క్షేత్ర స్థాయిలో



సందర్శిస్తూఏర్పాట్లనుఅదృష్టంగా చేపట్టాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓలు గోపిరామ్,వెంకన్న,ఏసీపీ భీం శర్మ, ఆర్అండ్బి ఎస్ఈ.వెంకటేశ్వరరావు ఇరిగేషన్ ఎస్ఈ.సుధీర్, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిపిఓ స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల అధికారులు, పోలీసుఅధికారులుతదితరులుపాల్గొన్నారు.

